## క్లుప్తంగా

### ఇంటర్ విద్యార్థులను సన్మానించిన డీఐఈవో



సన్మానిస్తున్న డీఐఈవో శ్రీనివాస్

సిరిసిల్లటౌన్/ఎల్లారెడ్డిపేట: ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎల్లారెడ్డిపేట కళాశాలల విద్యార్థినులను జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్ మంగళవారం తన కార్యాలయంలో సన్మానించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత ప్రభుత్వ కళాశాల విద్యార్థులకే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా సెస్ ప్రభుత్వ బాలికల కళాశాలకు సంబంధించిన నూతన అడ్మిషన్స్ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

### అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



ముస్తాబాద్: అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయాలని కోరుతూ మండలంలోని పోతుగల్ గ్రామ పంచాయతీ ఎదుట మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. పోతుగల్‌లో అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. రోడ్డు విస్తరణ పనుల్లో ఇళ్లు కోల్పోయిన వారికి, గుడిసెలు, పెంకుటిండ్లల్లో నివసించే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలేదన్నారు. గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను ఎంపిక చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో వెనుదిరిగారు. శంకరమ్మ, హంస, బాబాయి, లస్మవ్వ, శోభ, లక్ష్మయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### పాకిస్తానీలను తరిమివేయాలి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు


వీర్నపల్లి: భారత్‌లో ఉన్న పాకిస్తానీయులను తరిమివేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో ఆర్ఐ శివకుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఇక్కడ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మాడుగులు లింబాద్రి, పోతరం నరేశ్, భానోత్ శ్రీనివాస్, తిరుపతి, బానోత్ పెద్ద రాజు, మామిండ్ల మోహన్, తాటు రాజు, బోడ వెంకటేశ్, చింతల ప్రశాంత్ బానోత్ సంతోష్, బోడ వెంకట్, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: పాకిస్తానీలను భారత్‌నుంచి తరిమివేయాలని బీజేపీ మండల నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, బత్తిని సాయిగౌడ్, మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీశ్, కొలనూరు ముత్తక్క, కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల చూపు.. బీజేపీ వైపే

వేములవాడఅర్బన్: ప్రజల చూపు బీజేపీ వైపే ఉందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ విజయం సాధిస్తుందని, బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. వేములవాడ మండలం గుర్రంవానిపల్లిలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఆనంతరం పలువురిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, చింతపల్లి వెంకటేశ్వర రావు, రాకేశ్, సంజీవరెడ్డి, ప్రశాంత్, శంకర్, శ్రీనివాస్, సంతోష్, జింక అనిల్ తదితరులు ఉన్నారు.

### నేడు ఆలయ వార్షికోత్సవం



చందుర్తి: మండల కేంద్రంలోని షిరిడీ సాయిబాబా ఆలయం వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. బుధవారం ఉదయం 10 గంటల ఆలయ ప్రాంగణంలో వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు పుల్లూరి మల్లేశం తెలిపారు. పూజల ఆనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు మల్లేశం పేర్కొన్నారు.

**సెల్‌ఫోన్ చోరీ అయితే ఫిర్యాదు చేయండి**

తంగళ్లపల్లి: సెల్‌ఫోన్లు దొంగలించినా, పోగొట్టుకున్నా బాధితులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తంగళ్లపల్లి ట్రెయినీ ఎస్సై వినీతా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెల్లకు చెందిన పర్శరాం గౌడ్‌కు పోగొట్టుకున్న ఫోన్ను ఆమె అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనం కళ్లలో డస్ట్





సిరిసిల్ల: 'కండ్లు ఎర్రబారిన ఇతను నడిగొట్టు శ్రీనివాస్. బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లికి చెందిన శ్రీనివాస్ కండ్లు ఎర్రబడ్డాయి. ఎండలో తిరిగితేనో.. జ్వరం వస్తేనో కాదు. కరీంనగర్–కామారెడ్డి ప్రధాన రహదారి నిర్మాణంలో మొరానికి బదులు రాతిపొడి(డస్ట్)ని వినియోగించడమే కారణం. ప్రధాన రహదారి నిర్మాణంలో మొరం పోసి నాణ్యతతో పనులు చేయాల్సి ఉండగా.. సమీపంలోని స్టోన్‌క్రషర్‌లలో లభించే రాతి పొడిని పోస్తున్నారు. వాహనాల రాకపోకలతో ఆ డస్ట్ లేచి ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో పడుతుంది. దీంతో వారు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా రోడ్లు, భవనాల శాఖ అధికారులు రోడ్డు నాణ్యతను పరిశీలించి రాతి పొడి స్థానంలో మొరం పోసేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి: ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టిసారిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో 22 మందికి రూ.7 లక్షల పైగా విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అధికారులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మండలకేంద్రంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రూ.1.43 కోట్లతో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటూ యాజమాన్య హక్కులు లేనివారికి రానున్న రోజుల్లో హక్కులు కల్పిస్తామన్నారు. మొదటివిడతలో ఇళ్లు రానివారికి రెండో దశలో విడతలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన వద్దు**

రైతులు ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన చెందవద్దని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. 2023–24లో 67వేల 520 మెట్రిక్ టన్నులు, ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని విప్ తెలిపారు. చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, డీసీసీ కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, ఇప్ప మహేశ్, గండి నారాయణ, చిత్తిపాక మల్లయ్య, ధర్న మల్లేశం, పల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి

తంగళ్లపల్లి: కొత్తగా వేరే పార్టీ నుంచి వచ్చినవారంటూ కాంగ్రెస్ నాయకులు బేషజాలకు వెళ్లకుండా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన తంగళ్లపల్లి, ముస్తాబాద్, సిరిసిల్ల మండలాల ఉమ్మడి బ్లాక్ కాంగ్రెస్–1 సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ జెడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డికి రానున్న రోజుల్లో కాంగ్రెస్ నుంచి జెడ్పీటీసీ టికెట్ ఇస్తే ఇస్తామన్నారు. గెలిచే వాళ్లకే టికెట్ ఇస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులని పార్టీలో చీలికలు తెస్తే ఊరుకోమన్నారు. చేనేత రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.250 కోట్లు బకాయిలను చెల్లించిందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏబీసీ అబ్బర్వర్లు ఫక్రుద్దీన్, కృష్ణారెడ్డి, సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చక్రధర్ రెడ్డి, చుక్క రాజశేఖర్, నేరెళ్ల నర్సింగం గౌడ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం మధుకర్ (చోటు), శ్రీకాంత్ గౌడ్, రాజశేఖర్, ఆడెపు చంద్రకళ, మడుపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి



బోయినపల్లి: సమావేశంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధికారులు

బోయినపల్లి: రైతులు సాగునీరు ఆదా చేయడంతో పాటు, వరిలో తడి, పొడి విధానం తదితర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మండలంలోని విలాసాగర్ రైతువేదిక భవనంలో మంగళవారం రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు నిర్వహించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటల మార్పిడి చేసి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి లాభాలు పొందాలన్నారు. పంటల తెగుళ్లకు రసాయన ఎరువులు, పురుగు మందులు సూచించిన మోతాదులో వాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. అరుణ్‌బాబు, డా.మాధవి, ఏడీఏ రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, ఎంఏఓ కే.ప్రణీత, ఉద్యాన అధికారి లోకేశ్, ఏఈఓ రజిత రైతులు, తదితరులు ఉన్నారు.

## సంక్షిప్త వార్తలు

**• బార్ అసోసియేషన్‌కు నిధులివ్వండి**

వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్‌కు నిధులు కేటాయించాలని కోరుతూ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డిలతోపాటు కార్యవర్గం మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కోరారు. సిరిసిల్ల పర్యటనకు వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందించారు.

ముస్తాబాద్: మండలంలోని గూడెంలో పలు సామాజిక భవనాల మిగులు పనుల కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు వినతి అందించామని మాజీ సర్పంచ్ చిట్నేని సరిత తెలిపారు. ముదిరాజ్, గౌడ, మున్నూరుకాపు సామాజిక భవనాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. వాటిని పూర్తి చేసేందుకు ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు.

**• రాజన్న ఆలయంలో పూజలు**

వేములవాడ: వేములవాడ రాజన్నను మహారాష్ట్రలోని పూణేకు చెందిన కస్టమ్స్ అధికారి రంజిత్ (ఐఆర్ఎస్) కుటుంబ సభ్యులతో మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతరం వేదోక్త ఆశీర్వచనం చేశారు.

**• రైతులకు అవగాహన**

బోయినపల్లి: జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా బాబూ జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల సిరిసిల్ల విద్యార్థులు మండలంలోని తడగొండలో మంగళవారం సాయిల్ సేవ్ (మట్టిని రక్షించాలి) అనే అంశంపై ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. మట్టి నమూనా ఎలా పరీక్షించాలనే విషయంపై ఆదర్శ రైతు గుడి శ్రీనివాసరెడ్డి వివరించారు. అనంతరం పిల్లలపై వేధింపులు నాటక ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

**• పిడుగుపాటుతో ఎద్దు మృతి**

ఇల్లంతకుంట: గాలిపెల్లికి చెందిన కోమల పరశురాం అనే రైతుకు చెందిన ఎద్దు పిడుగుపాటుతో మృతిచెందింది. పరశురాం గ్రామంలో కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. సోమవారం రాత్రి పొలం వద్ద ఎడ్లను కట్టివేసి రాగా పిడుగుపాటుతో మృత్యువాతపడింది.

**• వీడియో కాన్ఫరెన్స్‌కు దూరం**

చందుర్తి : చందుర్తి మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్)కు మండలకేంద్రంలోని రైతులు నలుగురు మాత్రమే హాజరయ్యారు. పంటల సాగులో మెలకువలు, ఆధునిక పరిజ్ఞానం, క్రిమికీటకాల సంహారం వంటి వాటిపై పంట క్షేత్రాలను పరిశీలించి వాటిని నివారణ చర్యలు వివరించే వ్యవసాయాధికారులను ప్రభుత్వం రైతు వేదికలకే పరిమితం చేసింది. దీంతో రైతులు వీడియో కాన్ఫరెన్స్‌కు దూరంగా ఉంటున్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో పంటల సాగుపై యూట్యూబ్ ద్వారా ప్రచారం చేస్తున్నారనే, రైతులే తీరక సమయాల్లో వారే చూసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయాధికారులతో రైతుచైతన్య యాత్ర గ్రామ సభలను నిర్వహించి, పంటలు, దిగుబడులు, మెళకువలపై అవగాహన కల్పించాలని అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడుతున్నారు.

**• నివాళి**

సిరిసిల్లటౌన్: ఐసీడీఎస్ సుభాష్‌నగర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వరి సోమవారం రాత్రి మృతిచెందారు. అనారోగ్యంతో ఆమె మృతిచెందగా ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు. బుధవారం ఆమె కుటుంబ సభ్యులను కలిసి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత, పద్మ, సెదాషఫి, సుధా, రేణుక, మంజుల, అన్నపూర్ణ, రాధా, తదితరులు పాల్గొన్నారు.

**• పాఠశాల స్పెషల్ వర్కర్‌కు గౌరవ వేతనం**

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాలలో స్పెషల్ వర్కర్‌గా పనిచేసిన మహిళకు కలెక్టర్ విడుదల చేసిన 45 రోజుల గౌరవ వేతనాన్ని మంగళవారం అందజేసినట్లు హెచ్ఎం జోగినపల్లి అనురాధ తెలిపారు. హెచ్ఎం ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బండి లక్ష్మి రూ.12 వేలను నగదు రూపంలో మహిళా స్పెషల్ వర్కర్‌కు అందించారు. స్పెషల్ వర్కర్ వివరాలు తెలపాలని హెచ్ఎంను 'సాక్షి'కోరగా పేరుతో ఒప్పందాలు చేసుకోలేదని గతంలో వారి ఖాతాల్లో నగదు బదిలీ చేస్తే వాళ్లు రెగ్యులర్ చేయాలని కోర్టుకు వెళ్లారని, అందువల్ల వివరాలు వెల్లడించలేదని తెలిపారు.

### దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల: కరీంనగర్‌లో ఘనీకృత ఆబోతుల వీర్య ఉత్పత్తి కేంద్రంలో వైద్య సహాయకుడి పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకుడు డాక్టర్ జె.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది పాటు తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తులు చేయాలన్నారు. జోన్–3 పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన వారు అర్హులన్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మే 9లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హత, ఆసక్తి గలవారు కరీంనగర్ పద్మనగర్‌లోని పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు ఘనీకృత ఆబోతుల వీర్యఉత్పత్తి కేంద్రంలో దరఖాస్తులు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు నంబర్లలో 80082 04122, 9700275861 సంప్రదించాలన్నారు.

సిరిసిల్ల: జిల్లాకు ర్యాంప్ ప్రోగ్రాంలో భాగంగా మంజూరైన మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టీ.హన్మంతు మంగళవారం తెలిపారు. ర్యాంప్ అనేది ప్రపంచ బ్యాంకు మద్దతుతో కూడిన కేంద్ర ప్రభుత్వ పథకమన్నారు. ఒప్పంద ప్రతిపాదికపై (కాంట్రాక్ట్ బేసిక్) ఈ పోస్టులను భర్తీ చేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 10వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని, లేదా అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

### శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



బోయినపల్లి: శిక్షణ శిబిరాలకు హాజరైన విద్యార్థులు

బోయినపల్లి: వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ఎం. శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని విలాసాగర్ హైస్కూల్‌లో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ శిక్షణ తరగతులతో పాటు క్రీడల శిబిరాలను హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. పీఎస్ హెచ్ఎం సీహెచ్. మల్లేశం, ఉపాధ్యాయుడు కట్ట వెంకటహనుమాన్, పీడీప్రభాకర్ తదితరులున్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో సమ్మర్ క్యాంపును మంగళవారం ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయుడు రవీందర్ తెలిపారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. చిత్రలేఖనం, గార్డెనింగ్, డాన్స్, యోగా, చేతిరాత వాలీబాల్, చెస్, క్యారమ్స్, లూడో వంటి వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గం



వేములవాడ: రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గాన్ని సభ్యులు మంగళవారం స్వామివారి ఓపెన్‌స్లాబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూరగాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్‌శర్మ, వీవీ రామ్, కిషన్‌రావు, వాసాలమర్రి గోపి, పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్, కోశాధికారిగా గట్టు గౌతం, సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి. సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేశ్, ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్, గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్న గారి శ్రీనివాస్, వెల్ది సంతోష్, కే. వెంకటయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎం. వెంకటలక్ష్మి, గోపన్న గారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్.కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆరెల్లి రాకేశ్, డి మమత, జె. కిష్టయ్యను ఎన్నుకున్నారు.

### దళారులను నమ్మి మోసపోవద్దు

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లికి లారీలు రాకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న మండల మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు, వైస్ చైర్మన్ లింకల లక్ష్మణ్, ఏపీఎం నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం గ్రామానికి వెళ్లి మాట్లాడుతుండగా రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరికోతలు కోసి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటివరకు లారీలు రాకపోవడంతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందన్నారు. చైర్మన్ రాములు మాట్లాడుతూ .. సకాలంలో లారీలను పంపించి ధాన్యాన్ని తరలిస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు కాంతయ్య, రైతులు ఉన్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద గ్రామంలోకి వెళ్లే రహదారిపైనే వారసంత కొనసాగిస్తున్నారు. కొంతకాలంగా వారసంతను గిద్దెచెరువు ప్రాంతానికి మార్చుతామని అధికారులు చెబుతుండగా, ఆ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. రోడ్డుపై నిర్వహించే సంతలో సరైన సదుపాయాలు లేకపోవడం, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగడంతో సంతకు వచ్చే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వారసంత రోజు ఆర్టీసీ బస్సుతో పాటు వాహనాలను బైపాస్ నుంచి తరలిస్తున్నారు. వారసంతకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి గిద్దెచెరువు ప్రాంతానికి మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :**
**ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట: సెల్ నంబర్: 8074541033**

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626**

### ఆలయాన్ని మూసివేయకుండా అభివృద్ధి పనులు చేసుకోండి

- రాజన్న రక్షణ సమితి
- 14న వేములవాడ బంద్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ: రాజన్న గుడిని జూన్‌లో మూసివేసి విస్తరణ పనులు చేపడతామని ప్రకటించడంతో ప్రభుత్వ తీరుకు నిరసనగా వేములవాడలో ఈనెల 14న బంద్ పాటించాలని రాజన్న ఆలయ రక్షణ సమితి నిర్ణయించింది. పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో మంగళవారం సమావేశమయ్యారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి విస్తరణ పేరుతో ఆలయాన్ని మూసివేస్తామంటే ఉరుకునేది లేదన్నారు. దేశంలో ఉజ్జయిని, కాశీ, అయోధ్యలాంటి ఆలయాలు ఎక్కడకూడా మూసివేయకుండానే అభివృద్ధి చేశారన్నారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖసహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్‌లో మాట్లాడారు. వేములవాడ రాజన్న రక్షణ సమితి చేసే కార్యక్రమానికి తాను అండగా ఉంటానని వెల్లడించారు.

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



వేములవాడ రూరల్ : హన్మాజిపేటలో విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామస్తులు



ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ విద్యార్థులకు సన్మానం

వేములవాడరూరల్: మండలంలోని నూకలమర్రి, హన్మాజిపేటలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. నూకలమర్రిలో రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రీష్మ, రాజు వర్దన్, శ్రీనిధి, శరణ్య, రామ్‌చరణ్‌ను, హన్మాజిపేటలో మాజీ సర్పంచ్ విజయ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రఫుల్, వర్షిత, శ్రీనిధి, రోషిణి, మధుమిత, గాయత్రి, ప్రణవి, మహంత్, శ్రీకృతిలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు, రోమాల ప్రవీణ్, హెచ్ఎం సదానందం, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన రాచర్లగొల్లపల్లి విద్యార్థులను ఎంఈవో జి.కృష్ణహరి మంగళవారం అభినందించారు. పి.ప్రణవి 564, ఎం.స్వేచ్ఛ 538, ఎ.మధుశాలిని 533, టి.శ్రీవాణి 525, జి.రిచిత 524, కె.శ్రీజ 523, ఎ.అక్షిత 523, పి.ప్రణీత 514, వి.కృష్ణవేణి 509, ఎస్.రుచిత 504 మార్కులు సాధించారు. హెచ్ఎం పి.మురళీధర్, ఉపాధ్యాయులు రత్నాకర్, డి.సంజీవ్‌కుమార్, దేవయ్య పాల్గొన్నారు.

**వెంకటాపూర్ విద్యార్థులకు..**

మండలంలోని వెంకటాపూర్ హైస్కూల్ విద్యార్థులు సురేఖ 559, షణ్ముఖ 541, హర్షవర్ధన్ 536, జాశ్విని 532 మార్కులు సాధించారు. వీరిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ నాయకులు రాగుల చరణ్, దుండిగల రవి సన్మానించారు. హెచ్ఎం కృష్ణ, జీపీ సెక్రెటరీ హరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### రోడ్డుపై పడిన ధాన్యం బస్తాలు



తంగళ్లపల్లి : బద్దెనపల్లి వద్ద పడిపోయిన ధాన్యం బస్తాలు

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి వైపు ధాన్యం లోడుతో వెళ్తున్న లారీని డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ధాన్యం బస్తాలు సిరిసిల్ల–సిద్దిపేట ప్రధాన రహదారి బద్దెనపల్లి రోడ్డుపై పడిపోయాయి. బస్తాలు పడిపోయిన గుర్తించకుండా లారీ వెళ్లిపోయిందని వాహనదారులు తెలిపారు. ప్రధాన రహదారిపై లైటింగ్ లేకపోవడంతో చీకట్లో రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో స్థానిక యువకులు బస్తాలను రోడ్డు పక్కకు లాగేశారు. విషయం తెలుసుకున్న ట్రెయినీ ఎస్సై కె.వినీతా రెడ్డి పోలీస్ సిబ్బందిని పంపి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

వేములవాడరూరల్: మండలంలోని మర్రిపల్లి బ్రిడ్జి వద్ద లారీలోంచి ధాన్యం బస్తాలు మంగళవారం కింద పడిపోయాయి. చందుర్తి మండలం మరిగడ్డలోని ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి బోయినపల్లి మండలంలోని రైస్ మిల్‌కు తరలిస్తుండగా మర్రిపల్లి వద్ద బ్రిడ్జి దిగుతుండగా లారీలోంచి బస్తాలు కిందపడ్డాయి. బ్రిడ్జిపై గుంతలమయంగా ఉన్న రోడ్డును చదును చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

**పశుగ్రాసం అందజేత**

కోనరావుపేట: మండలంలోని మర్తనపేటకు చెందిన ముద్రాయి విజయ్‌కుమార్ రూ. 10 వేల విలువైన పశుగ్రాసాన్ని వేములవాడలోని గోశాలకు అందించారు. పశుగ్రాసాన్ని అందించిన విజయ్‌కుమార్‌ను అధికారులు అభినందించి, రసీదు అందజేశారు.

### హిందువులు ఐక్యత చాటాలి

గంభీరావుపేట: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 22న కరీంనగర్‌లో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రకు సంబంధించిన ప్రచార పోస్టర్లను గంభీరావుపేట మండలకేంద్రంలో బీజేపీ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. యాత్రలో వేలాది పాల్గొని హిందువులు ఐక్యతను చాటాలని కోరారు. బీజేపీ నాయకులు గంట అశోక్, పత్తి స్వామిరాజ్, దేవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, మహేశ్‌యాదవ్, రాజుగౌడ్ సత్యనారాయణ, హిందూ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ఎస్సీకాలనీ వద్ద మంగళవారం ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ సిబ్బందితో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్, చేపట్టారు. తనిఖీలో నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మద్యంతాగి వాహనాలు నడపవద్దని ఎస్సై పేర్కొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని సిరిసిల్ల–సిద్దిపేట ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి తంగళ్లపల్లి ట్రెయినీ ఎస్సై వినీతా రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవ్, వాహనపత్రాలు లేని వారిని గుర్తించి చలానాలు విధించారు. కార్యక్రమంలో ఏఎస్సై చంద్రమౌళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడుపవద్దని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని అవగాహన కల్పించారు. వాహనపత్రాలు వెంట ఉంచుకోవాలని కోరారు. ఎస్సై,సిబ్బంది పాల్గొన్నారు.